క్లుప్తంగా

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

బంగారుపాళెం: మండల కేంద్రంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు మురళీకృష్ణ సోమవారం తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్, చెన్నై శంకర్ నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కంటి జబ్బు రోగులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి చెన్నై శంకర్ నేత్రాలయ ఆస్పత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని కంటి జబ్బు రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రెండు గ్రామాల్లో నేడు ఫ్యామిలీ డాక్టర్

ఐరాల: మండలంలోని నాంపల్లె, పాలకల రెడ్డివారిపల్లెలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నాంపల్లెలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, పాలకల రెడ్డివారిపల్లెలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. గర్భిణులకు బీపీ, షుగర్, గుండె సంబంధిత పరీక్షలు చేసి తగు సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని రెండు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కేంద్ర మతోన్మాదాన్ని ప్రతిఘటించాలి



వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న సీపీఎం నాయకులు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): బీజేపీ మతాల మధ్య చిచ్చుపెడుతోందని, ఈ మతోన్మాదాన్ని ప్రతిఘటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం చిత్తూరు నగరం దర్గా సర్కిల్లోని అంబేడ్కర్ విగ్రహానికి సీపీఎం ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గంగరాజు మాట్లాడుతూ మనువాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసిన గొప్ప మేధావి అంబేడ్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కుతున్న మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టెమ్మ ప్రసాద్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.


ప్రజా వ్యతిరేక విధానాలపై తిరగబడాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చిత్తూరు కార్పొరేషన్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తిరగబడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. విద్య వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తోందని దుయ్యబట్టారు. ఈ వ్యతిరేక విధానాలపై సీపీ ఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి రోజు నుంచి ఏప్రిల్ 14 అంబేడ్కర్ జయంతి వరకు నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మణి, చంద్ర, విజయ్‌కుమార్, గజేంద్ర బాబు, రమాదేవి, కుమారి, బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ శ్రీనివాసులు

బంగారుపాళెం: సమాజంలో సత్‌ప్రవర్తనతో మెలగాలని సీఐ శ్రీనివాసులు రౌడీషీటర్లకు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం సాయంత్రం మండలంలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో గొడవలు సృష్టించడం, దౌర్జన్యాలకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామస్తులతో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఉద్యోగ సంఘం నేతలు



పూతలపట్టు: ప్రత్యేక ప్రభతో అంబేడ్కర్ చిత్రపటం ఊరేగింపు



చిత్తూరు: వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ నాయకుల నివాళి



గుడిపాల: నివాళులర్పిస్తున్న నాయకులు



దళితుల మణికిరీటం అంబేడ్కర్

- వాడవాడలా ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు
- విరివిగా అన్నదానాలు
- అంబేడ్కర్ చిత్రపటాల ఊరేగింపు
- రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



కాణిపాకం : నివాళులర్పిస్తున్న కాణిపాక ఈవో పెంచల కిషోర్, ఆలయ అధికారులు, సిబ్బంది



బంగారుపాళెం: మొగిలివెంకటగిరిలో..

కాణిపాకం : దళిత జాతి మణి కిరీటం డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని వక్తలు ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు, రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు నివాళులర్పించారు. కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థాన ఈవో కార్యాలయంలో పెంచల కిషోర్‌తోపాటు ఏఈవోలు కృష్ణారెడ్డి, ధనంజయ్య, ప్రసాద్, హరి మాధవరెడ్డి, నాగేశ్వరరావు, అంబేడ్కర్ చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు, చిత్తూరు నగరంలోని దర్గా సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి కుల సంఘాల నాయకులు, అధికారులు పూలమాలతో నివాళులర్పించారు. వీరిలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, మేయర్ అముద, చుడా చైర్మన్ కఠారి హేమలత, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు రమేష్‌ప్రసాద్, పాస్టర్లు జీవరత్నం, సాలోమోన్, బాలు, బీజేపీ నేతలు జగదీశ్వరనాయుడు, శ్రీనివాసులు, రామభద్ర, షణ్ముగం, సత్య, కుల, ఉద్యోగ సంఘ నాయకులు రాఘవులు, గంటామోహన్, ఢిల్లీ ప్రకాష్, కమాలపతి, రమణ, జగదీష్, మునీర్ అహ్మద్, గోపీనాథ్ వేణు, మధు, మునస్వామి, వినాయకం ఉన్నారు.

ప్రత్యేక ప్రభపై అంబేడ్కర్

పూతలపట్టులో జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ జీవరత్నం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రభను తీర్చిదిద్ది అంబేడ్కర్ చిత్రపటంతో ఊరేగించారు. అనంతరం స్థానికంగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తలపులపల్లిబాబురెడ్డి, రాష్ట్ర మేధావుల వేదిక కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ దేవిక, సర్పంచ్ మాసిల్లామణి, నాయకులు మురుగేష్, రాజేంద్ర, బాబురెడ్డి, రసీద్, మల్లికార్జున శెట్టి, షణ్ముగం, కో–ఆప్షన్ మెంబర్ ఖాదర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు నివాళి

చిత్తూరు కార్పొరేషన్: ఏపీ ఎస్ఈబీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు, ఉద్యోగులు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు. స్థానిక ట్రాన్స్‌కో ఎస్ఈ, అర్బన్ ఈఈ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటాలకు ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్, ఈఈ మునిచంద్ర, సురేష్, పీఓ రెడ్డెప్ప, ఏఓ ప్రసన్న ఆంజనేయులు, డీఈ శేషాద్రి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఏఈ, సబ్‌ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు. స్థానిక శంకరయ్య గుంట అంబేడ్కర్‌నగర్ కాలనీలో వైఎస్సార్ సీపీ మాజీ ఎస్సీసెల్ నగర అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు. నాయకులు గాంధీ, అప్పు, జ్ఞానక్రిస్టి, బెన్ని, భరత్, బాబు, వసంత్, హేమంత్, రసు, బబ్లూ పాల్గొన్నారు.

కాణిపాకం పంచాయతీ కార్యాలయంలో...

ఐరాల: మండల కేంద్రంలోని వారపు సంత వద్ద వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాణిపాకం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శాంతిసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్ సర్పంచ్ విశ్వనాథ్‌రెడ్డి, వార్డు మెంబర్ సౌందర్‌రాజన్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోహన్, పార్టీ నేతలు రాజేష్‌రెడ్డి, సురేషరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్, ధనంజయ, ఓబుల్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, బాబు, వాసు, యుగంధర్, భరత్, రాజేష్, సిద్ధయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

తవణంపల్లె: మండల కేంద్రంలో మండల దళిత యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి, బాబూ జగజ్జీవన్‌రాం చిత్ర పటానికి పూజలు చేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ప్రతాప్‌సుందర్‌రాయల్ రెడ్డి, జెడ్పీటీసీ భారతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు సి.హరి రెడ్డి, పార్టీ నాయకులు హరికృష్ణారెడ్డి, ప్రకాష్‌బాబు రెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, వరప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుకుమార్, గిరిరెడ్డి, విజయకుమార్ రెడ్డి, దళిత సేవా సంఘం గౌరవాధ్యక్షులు మురుగన్, మండల అధ్యక్షులు జగన్నాథం, సెక్రటరీ షణ్ముగం, కోశాధికారి పరదేశి పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

యాదమరి: మండల కేంద్రంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్మన్ బి.ధనుంజయ రెడ్డి హాజరయ్యారు. ముందుగా అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఎంపీపీ సురేష్, మాజీ జెడ్పీటీసీ కోణాపల్లి మనోహర్ అంబేడ్కర్ సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు అన్నదానం, పండ్లు, దుస్తులు అందజేశారు. వైస్ ఎంపీపీ రవీంద్రబాబు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, మాజీ రాష్ట్ర మైనార్టీ డైరెక్టర్ కబీర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సెల్వం, ఝాన్సీ పయని, రమేష్, మురళీ, దయానందరెడ్డి, రాధా సుబ్రమణ్యం, జయంతి మనోహర్ రెడ్డి, పాండు మండడి, నాగేష్ రెడ్డి, హెన్రీ థామస్, మనివేల్, రవి, హాజరయ్యారు.

అనంతరం కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. తహసీల్దార్ సుధాకర్, ఎంఆర్ఐ జీవన్‌కుమార్‌తో పాటు టీడీపీ నాయకులు కోదండయ్య, మాజీ ఎంపీపీ రవిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడిపాలలో.

గుడిపాల: మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ రజినీకాంత్ కేక్ కట్ చేయడంతోపాటు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వసంతాపురం సచివాలయంలో అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు.

అంబేడ్కర్ చిత్రపటం ఊరేగింపు



బంగారుపాళెంలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న యువకులు

బంగారుపాళెం: మండలంలోని మొగిలివెంకటగిరి, బంగారుపాళెంలోని అంబేడ్కర్ విగ్రహాలకు పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటాన్ని ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి దళితవాడలోని భజనమందిరం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వరకు, అక్కడ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఊరేగించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద అన్నదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, మాజీ సమితి అధ్యక్షులు తులసీరామకృష్ణారెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా, మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, ఉపసర్పంచ్ కామరాజు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్‌కుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మొగిలీశ్వర్, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు పాలాక్షిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గజేంద్ర, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నాగరాజ, టీడీపీ మండల అధ్యక్షులు జయప్రకాష్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భానుప్రకాష్, పలువురు నాయకులు, దళిత సంఘ నేతలు పాల్గొన్నారు.









ఐరాల : అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, యాదమరి: కేక్‌కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి, నాయకులు, తవణంపల్లె: దళిత సేవా సంఘం నివాళి, చిత్తూరు: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు శేఖర్, నాయకులు

అశ్వంపై శ్రీరామచంద్రుడి విహారం



అరగొండలో అశ్వవాహనంపై విహరిస్తున్న సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి

తవణంపల్లె: మండలంలోని అరగొండ శ్రీ కోదండ రామాలయంలో సోమవారం రాత్రి అశ్వ వాహన సేవ అత్యంత వైభవంగా సాగింది. ఉదయం సీతా రామలక్ష్మణులకు అర్చకులు భక్తితో అభిషేకం చేయించారు. ప్రత్యేక అలంకరణ, పూజలు చేసి ధూప దీప నైవేద్యం సమర్పించారు. రాత్రి ఉభయదారులు గజమాలలు, పట్టువస్త్రాలు, సుగంధ పరిమళ పుష్పాలు, పలు రకాల పుష్పాలు ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామికి సమర్పించారు. అనంతరం అర్చకులు ఉత్సవమూర్తులకు అభిషేకం, పూజలు నిర్వహించారు. విద్యుద్దీపాలు, సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించిన అశ్వ వాహనంపై కొలువైన సీతారాములు పురవీధుల్లో ఊరేగారు. భక్తులు ఇంటింటా కొబ్బరికాయలు సమర్పించి, కర్పూర హారతులిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారంఉదయం సీతారామలక్ష్మణులకు అభిషేకం, పూజలు నిర్వహించనున్నారు. రాత్రి పుష్పపల్లకి సేవ ఉంటుందని కార్యనిర్వాహకులు తెలిపారు.

కాణిపాకంలో తమిళ నూతన సంవత్సర వేడుకలు

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో సోమవారం తమిళ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలు, తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దీంతో ఆలయం పుష్పశోభితమైంది. సాయత్రం వరసిద్ధి వినాయక స్వామి గ్రామోత్సవం సంప్రదాయబద్ధంగా చేశారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

అంబేడ్కర్ మార్గం అనుసరణీయం



సత్కారం పొందిన వివిధ శాఖల ఉద్యోగులు

చిత్తూరు కలెక్టరేట్ : భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ ఆర్. అంబేడ్కర్ మార్గం అనుసరణీయమని డీఈవో వరలక్ష్మి అన్నారు. సోమవారం నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. డీఈవో కార్యాలయంలో డీఈవోతోపాటు సీనియర్ అసిస్టెంట్ మురళి, ఏడీ వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్‌లు సత్య, వీజీ రమణ, రామ్‌కుమార్, సిబ్బంది గోపాల్, సాయి, జయప్రకాష్, తదితరులు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు. జిల్లా సమగ్రశిక్ష కార్యాలయంలో ఏపీసీ వెంకటరమణ, సూపరింటెండెంట్ కుమార్, జీసీడీవో ఇంద్రాణి, నెహ్రూ యువ కేంద్రంలో జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్, అకౌంట్ అధికారి బాబురెడ్డి, సిబ్బంది రాజకుమారి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

మున్సిపల్ కార్యాలయంలో..

చిత్తూరు అర్బన్: మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అంబేడ్కర్‌కు పాలకులు, అధికారులు నివాళులర్పించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మేయర్ అముద, ఆయన అందించిన సేవల్ని కొనియాడారు. కమిషనర్ నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, ప్రజారోగ్యశాఖ అధికారి డా.లోకేష్, మేనేజరు గోపాలకృష్ణవర్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ గొప్ప దార్శనికుడు

చిత్తూరు కలెక్టరేట్ : రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్. అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని ఎస్సీ మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పొన్నా యుగంధర్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినాయకం అన్నారు. నగరంలోని అంబేడ్కర్ భవనంలో ఆ సంఘం నాయకులు సత్కార కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఏటా తమ సంఘం ఆధ్వర్యంలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులను సత్కరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అనంతరం పలు శాఖల్లో ఉత్తమ సేవలందించిన పలువురు ఉద్యోగులను దుశ్శాలువతో సత్కరించి మెమెంటోలను అందజేశారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు షణ్ముగం, శేషాద్రి, కృష్ణయ్య, కిరణ్, వెంకటరమణ, వినోద్, సుబ్బలక్ష్మి, ప్రణీత పాల్గొన్నారు.





అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న డీఈవో వరలక్ష్మి, చిత్తూరు మేయర్, అధికారుల నివాళి

తప్పిదాలతోనే అగ్ని ప్రమాదాలు



అగ్ని ప్రమాదాల నివారణపై పోస్టర్లు విడుదల చేస్తున్న ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు, సిబ్బంది

పుంగనూరు: ప్రస్తుత వేసవికాలంలో మానవుల నిర్లక్ష్యం, చిన్న చిన్న తప్పిదాల వలనే అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అవగాహన కలిగి ఉంటే ఇవి తలెత్తకుండా చూసుకోవచ్చని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు అన్నారు. సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని ఫైర్‌స్టేషన్లో పోస్టర్లు విడుదల చేసి ఆయన మాట్లాడారు. వారోత్సవాలను ఈనెల 20వ తేదీ వరకు పలు ప్రాంతాలలో నిర్వహిస్తామన్నారు. ప్రజలు బీడీలు, సిగిరెట్లు తాగి ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. అలాగే వంటింట గ్యాస్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వంట పని పూర్తి కాగానే తక్షణమే గ్యాస్ ఆఫ్ చేయాలన్నారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రజలు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.